4. ప్రభు జన్మస్థలము పాకయేగాని - పరలోక సౌధమే
బాలుని జూడ జీవితమంత పావనమాయెను
ప్రభుపాదపూజ దీవెనకాగ ప్రసరించె పుణ్యము
బ్రతుకే మందిరమాయె అర్పణలే సిరులాయె ఫలియించె ప్రార్థన
॥అందాల॥

- ఏ.బి.మాసిలామణి

## 698

రా.. తిలక్కామోదు తా–ఆది
మధుర మధర మధురసేవ - యేసు ప్రభు సేవ

1. దేవదూతకును లేని దైవజనుని సేవ - దేవసుతుని సంఘ సేవ దివ్యమౌ సువార్త సేవ ॥మధుర॥

2. పరిశుద్ధాత్మ ప్రోక్షణముచే ప్రజ్వరిల్లుసేవ - పరిమళించువాక్య సేవ ప్రతిఫలించు సాక్ష్య సేవ ॥మధుర॥

3. ప్రభుని పేర ప్రజల యెదుట ప్రవచనాల సేవ - ప్రజల పేర ప్రభుని యెదుట ప్రార్థనలువచించు సేవ ॥మధుర॥

4. భాగ్యభోగనిధులు లేని భారభరితసేవ - బాష్పసిరులలోన మెలగి బాధలను వరించు సేవ ॥మధుర॥

5. సిలువమూర్తి కృపలు జాట సిగ్గుపడని సేవ - సిలువనిందలను భరింప శిరమువంచి మురియు సేవ ॥మధుర॥

6. లోకజ్ఞానియపహాశించు శోకమూర్తి సేవ - లోకులను దీవించు సేవ లోకమును జయించు సేవ ॥మధుర॥

7. దైవజనుడ మరవకోయి దైవపిలుపునోయి - దైవనీతివదలకోయి దేవుడు దీవించునోయి ॥మధుర॥

- ఏ.బి.మాసిలామణి



## 699

ప॥ రాగము - ద్విజావంతి జయజయవంతి మిశ్రమము తాళం - ఆది
యేసు నామమే పావనము - ప్రభు
యేసే రక్షణ కారణము - మను
జాళి పాపము తీరగా - మర
ణాబ్ది తీరము చేరగా - శ్రీ
యేసు మాకు దారిగదా

1. స్వామి యేసు మాలో - తన
ప్రేమ నిలుపగా - యెన
లేని ఈ విగా - తన
మేను బలినిడ లేదా ॥యేసు॥

2. పాప ఘోర తాప - తతి
బాపి కరుణతో - చెయి
జాపి ప్రేమచే - తన
ప్రాపు మనకిడ లేదా ॥యేసు॥

3. రక్త సిక్త బాట - మన
ముక్తి పథముగా - అను
రక్తిజూపగా - మన
పాలి రక్షకుడాయెగదా ॥యేసు॥

4. చావు గెల్చి మాకు - తన
జీవమొసగగా - మము
కాయువాడుగా - ఘన
దేవుడితడగు గాదా ॥యేసు॥

5. దారి కానరాని - కడు
ఘోరవనములో - నడ
యాడు వేళలో మము
చేరబిలిచిన వాడుగదా ॥యేసు॥